నకిలీ తూనికలతో ప్రజల్ని మోసగిస్తున్న వ్యాపారాలు

విశాలాంధ్ర-జలుమూరు: గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాల్లో రోజురోజుకు వ్యాపారం తూనికల్లో అనేక అవకతవకలు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లదని విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వారం ఫోటో జరిగే సంతల్లో మరింత అవకతవకలు జరుగుతున్నాయని పలువురు వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. జలుమూరు కోటబొమ్మాళి మండల సరిహద్దులోనున్న నారాయణ వలస సంతలో ఇష్ట రాజ్యంగా ఎలక్ట్రానిక్ తూకవులు చేపలు అమ్మే వ్యాపారులు పురాతన గుళ్ళ కాటాలు నేటికి వినియోగిస్తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు తూనికులు కొలతలు అధికారులు ఆ శాఖ ఉందో లేదో అని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రశాంతంగా హోలీ పండుగ జరుపుకోవాలి

- జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు

- ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: శుక్రవారం మార్చి 14 తేది హోలీ పండుగ సంధర్భంగా జిల్లా ప్రజలు రంగులు హెూలీ పండుగ ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలి అని జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ గారు గురువారము ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి గారు జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. హెూలీ పండుగ సందర్భంగా ప్రజలు ఎటువంటి గొడవలు అల్లర్లు సమస్యలు జోలికి వెళ్లకుండా ఈ వేడుకలు జరుపుకోవాలని.బహిరంగ ప్రదేశాలులో అసభ్యకరంగా ప్రవర్తించరాదని,ఆకతాయి చర్యలకు పాల్పడరాదుని పేర్కొన్నారు. హోలీ పండుగ సందర్భంగా కలుషితమైన, ప్రమాదకరమైన రంగులు వినియోగించవద్దని పర్యావరణ హితమైన రంగులు మాత్రమే వాడాలని ఎస్పీ గారు సూచించారు. మత సామరస్యాన్ని పాటిస్తూ సోదరభావంతో పండుగ జరుపుకోవాలన్నారు. ద్విచక్ర వాహన దారులు సైలెన్సర్ లను తొలగిస్తూ అతివేగం, అధిక శబ్దంతో వాహనాలు నడిపిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలు ప్రవర్తనపై జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆదర్శ మహిళలకు నారీ శక్తి పురస్కారం

శక్తి పురస్కారాలు అందుకుంటున్న ఆదర్శ రైతులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆదర్శ మహిళా రైతులకు స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న విలువ ఆధారిత ఉత్పత్తుల శిక్షణ ద్వారా ఉత్పత్తుల అమ్మకం తయారీ విధానంలో నైపుణ్యత చూపించిన వారికి నారీ శక్తి పురస్కారం అందించడం జరుగుతుందని డి పి ఎం ఓ రేవతి అన్నారు. అర్ఫ్ సంస్థ నిర్వహిస్తున్న మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా పల్లె సిరి ఎఫ్ పి ఓ పనిచేస్తున్న వజ్రపుకొత్తూరు మండలం లోని పాత టెక్కలి గ్రామం లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అర్ఫ్ సంస్థ నాబార్డ్ సహ కారము తో ఏర్పాడిన పల్లె సిరి రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ద్వార నందిగామ వజ్రం కొత్తూరు మండలం ప్రాంతాల్లో ఉత్పత్తుల కొనుగోలు, అమ్మకం, విలువ ఆధార శిక్షణ ఇచ్చి ఉత్పత్తులకు ఎక్కువ దార వచ్చే లాగ చేసి రైతులను అర్థికం గా మరింత బలోపేతం చేసేందుకు క్రుషి చేస్తున్నామన్నారు. మహిళలు అంద రు అన్ని రంగాలలో రాణించాలని అలాగే లింగ బేధం లేకుండా పిల్లల్ని పెంచాలని డాక్టర్ లీలావతి తెలియ చేశారు. డి పి ఎం ఓ రేవతి మాట్లాడుతు మహిళా మిత్రులందరికీ రైతుగా ఎదగాలని అలాగే సేంద్రియ పద్ధతిలో పెరట కూరగాయలు పండించాలని అని తెలియజేశారు. ఏవో కీరవాణి మహిళలుఅన్నీ రంగా లలో ముందర ఉండండి సమాజానికి ఒక ఉదాహరణ గా నిలవాలి అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ మేనేజర్ హెచ్ వి, తేజ, ఎం ఎల్ హెచ్ పి, దివ్య, ఏ ఎన్ ఎం, గౌరీ, సర్పంచి సుశీల, వెలుగు ఏ పీఎం ప్రసాద్, అర్ఫ్ భాగ్యవతి బి ఓ డి వర లక్ష్మి , మహిళా రైతులు, గ్రామ పెద్దలు పాల్గోనటం జరిగింది. ఆదర్శం గా నిలిచిన మహిళల్కు నారీ శక్తి పురస్కారం తో సన్మానించి, కార్యక్రమానికి వచ్చిన మహిళకు ఆటలు ఆడించి బహుమతులు అందజేయటం జరి గింది.

హలో పొందూరు-చలో పిఠాపురం విజయవంతం చేయండి

కరపత్రం విడుదల చేస్తున్న జనసేన నాయకులు

విశాలాంధ్ర-పొందూరు: పాటిష్టత్మకంగా మార్చి 14న పిఠాపురంలో నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భవ దినోత్సవ కార్యక్రమానికి జన సైనికులు కదం తొక్కి కదలి వచ్చి ఆవిర్భవ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పొందూరు మండల జనసైనిక బృందం పిలుపునిచ్చింది. హలో పొందూరు చలో పిఠాపురం స్లోగన్లతో పోస్టర్స్ విడుదల చేసిన సందర్భంగా ఆ పార్టీ జిల్లా నేత కొంచాడ చిన్నం నాయుడు మాట్లాడుతూ పై విధంగా అన్నారు. జనం కోసం జనసైనికులు నిరంతర సేవా దృక్పథంతో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు తమ ప్రియతమ నేత ఆంధ్రుల ముద్దు బిడ్డ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనకు కృషి చేసే సంకల్పానికి శ్రీకారం చుట్టడానికి కదలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పొందూరు మండల సీనియర్ జనసేన నాయకులు మండల,జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జీవన శైలి మార్పుచేసుకోవాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: కిడ్నీ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా జీజీహెచ్ వద్ద జెండా ఊపి ర్యాలీని ఆయన ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే జిల్లాలో దయాలసిస్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటుచేసిందన్నారు. మరో 5 దయాలసిస్ యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లు వివరించారు. పలాసలో కిడ్నీ పరిశోధనా కేంద్రం ఉన్నట్లు చెప్పారు. కిడ్నీ వ్యాధిని త్వరగా గుర్తించేందుకు హార్వర్డ్, నార్త్ కెరోలీనా, కొలంబియా సెంటర్ ఫర్ సెల్యులర్ మాలిక్యులర్ బయాలజి, ఐఏఎస్సీ బెంగుళూరు యూనివర్సిటీలతో వారందరితో కలిపి పరిశోధనలు చేసే ఆలోచనతో ఉన్నట్లు వివరించారు. మన జీవన విధానంలో మార్పురావాలన్నారు. ఉప్పు తక్కువగా వాడడం, రోజూ తాగునీరు తగు మోతాదులో తీసుకొని, ప్రతీ రోజు వ్యాయామం చేయాలని చెప్పారు. కిడ్నీ సమస్యను గుర్తించేందుకు ప్రతీ సంవత్సరం కిడ్నీ పరీక్షలు చేయిస్తే మొదటి దశలోనే గుర్తిస్తే డాక్టర్లు సులువుగా వైద్యం చేస్తారని వివరించారు. జిల్లాలో కిడ్నీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మానవుల అవయవాలలో కిడ్నీ ముఖ్యమైనదని తెలిపారు. జీజీహెచ్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మార్చి రెండవ వారంలో కిడ్నీ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు. ఆల్కహాల్, పొగత్రాగడం ఆపారవలని, జీవన విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచం మొత్తం మీద కిడ్నీ వ్యాధికి గల కారణం షుగర్, హైపర్ టెన్షన్ లనేనన్నారు. 60 శాతం కిడ్నీ వ్యాధి హైపర్ టెన్షన్, షుగర్ లే కారణమన్నారు. ఇవి కంట్రోల్ లో ఉంటే 60 శాతం కిడ్నీ వ్యాధిని ఆపవచ్చని తెలిపారు. స్పెయిన్ కిల్లర్స్, ఏంటీబయాటిక్స్ ఎక్కువగా వాడటం వలన కిడ్నీ వ్యాధి వస్తుందన్నారు. ఉద్యానవనం ప్రాంతంలో వచ్చే కిడ్నీ వ్యాదులకు కారణం హైపర్ టెన్షన్, షుగర్ లు కాదని దానికి వేరే కారణాలు ఉన్నట్లు పరిశోధనలో తేలినట్లు వివరించారు. ఈ ప్రాంతంలో వచ్చే కిడ్నీ వ్యాధి లక్షణాలు కనబడవని, కాలు వాపులు, అలసట, తదితరమైన లక్షణాలు ఉండవన్నారు. అనుమానం వచ్చి పరీక్షలు చేస్తే క్రియాటిన్ 3 లేదా 4 ఉంటుందని చెప్పారు. డిసిహెచ్ డాక్టర్ కళ్యాణ్ బాబు, జీజీహెచ్ సూపరింటెండెంట్ షకీలా లు మాట్లాడుతూ ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 106 వరకు దయాలసిస్ యూనిట్లను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు వివరించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 12 రకాల మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం 580 మందికి పెన్షన్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలమురళీకృష్ణ, జీజీహెచ్ సూపరింటెండెంట్ షకీలా, జీజీహెచ్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ శరత్ జ్యోత్స్న, అన్ని విభాగాల వైద్యులు, మెడికల్ కళాశాల అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పెద్ద ఎత్తున నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు.

ర్యాలీ ని ప్రారంభిస్తున్న జెసి

శ్రీ జగన్నాధునికి శఠగోపం..!

ఆలయ ఆదాయం స్వాహా..?

విశాలాంధ్ర-మందస: మండలం సాబకోట పంచాయతీ కేంద్రంలో ఉన్న శ్రీ జగన్నాథ స్వామి ఆలయానికి విలువైన మాన్యాలు ఉన్నా దేవునికి నైవేద్యం కరువైందని ఆలయ అభివృద్ధి కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ పట్టించుకోక ఆలయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని పంచాయతీ అభివృద్ధి కమిటీ సభ్యులు మగత బెహరా, మదన్మోహన్ బెహరా, పురుషోత్తం బెహరా, బాలరాజు, పాండవ గణేష్, రత్నాల నీలాంబరు, కొండ దీనబంధు, నాగ రాజేష్, జగదీష్ బిసాయిలు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆలయానికి సంబంధించిన పలు విషయాలు వెల్లడించారు. ఆలయానికి సుమారు 25 ఎకరాల పల్లపు భూములు ఉన్నాయని, ఏడాదికి లక్షల్లో ఆదాయం కౌలు రైతుల నుంచి దేవాదాయ శాఖ పొందుతుందని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఆరాధ్య దైవమైన జగన్నాధుని ఆలయం తెరవకపోవడం, ఆలయ భూములు ఆక్రమణకు గురయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా రథయాత్ర ఉత్సవాలు జరపాల్సిన దేవాదాయ శాఖ ఆ తంతు నిర్వహించకుండా, దేవాదాయ శాఖ అధికారి బంధువులు నిధులను విత్ డ్రా చేసుకుంటున్నారని వారు ఆరోపించారు. మందస దేవాలయ శాఖ కార్యాలయం కూడా సక్రమంగా తెరవడం లేదని, ఈ సమస్యపై వివరాలు అడగడానికి కార్యాలయానికి వెళ్తుంటే కార్యాలయ తలుపులు తెరుచుకోవడం లేదని తెలిపారు. ఆలయ సమస్యల పైన ఆలయ ప్రాంగణంలో చికెన్ సెంటర్ తొలగింపు పై జిల్లా దేవాలయ శాఖ కార్యాలయానికి వెళ్లిన అధికారులు స్పందించడం లేదని, సమాచార హక్కు చట్టం కింద ఆలయ ఆదాయ వివరాలు ఇవ్వాలని కోరిన నిరాకరిస్తున్నట్లు తెలిపారు. ఆలయ ఆదాయ వనరులు ప్రభుత్వానికి లెక్క చూపకుండా కైంకర్యం చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకొని, ఆలయ నిధుల దుర్వినియోగం పై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే మందస దేవాలయ ధర్మాయ శాఖ కార్యాలయం ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

పలాస కేంద్రంగా ఆర్టీవో సేవలు అందించాలి

విశాలాంధ్ర-పలాస: పలాస కేంద్రంగా గతంలో మాదిరి గా ఆర్టీవో సేవలు అందించాలని పలాస కాశీబుగ్గ ఆటో యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం కాశిబుగ్గ బస్టాండ్ ఆవరణలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలాస కేంద్రంగా గతంలో అనేక సేవలు డ్రైవర్లకు అందించారని ప్రస్తుతం ఆ కేంద్రాన్ని శ్రీకాకుళం సమీపంలో గల ఎచ్చెర్ల కు తరలించడం వలన తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వాహనాలను ఫిట్నెస్ కోసం ఎచ్చెర్ల వెళ్ళలంటే కష్టతరమవుతుందని దాదాపు రెండువైపులా 250 కిలోమీటర్లు ప్రయాణించవలసి వస్తుందని అన్నారు. ఆర్టీవో ఉన్నతాధికారులు తమ సమస్యను పరిగణలోకి తీసుకొని ఎప్పటి మాదిరిగానే పలాస ఆర్టీవో కేంద్రంగా ఏర్పాటు చేయాలని పలాస కాశీబుగ్గ మరియు రూరల్ ఆటో యూనియన్ల నాయకులు కోరారు.

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించిన డిపిఓ భారతి సౌజన్య

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య సంత బొమ్మాళి గ్రామపంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రము, కోటపాడు గ్రామపంచాయతీ లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును గురువారం తనిఖీ చేసారు. ఈ కేంద్రాలలో తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట గురించి, వర్మి కంపోస్టు తయారీ గురించి తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే సంతబొమ్మాళి గ్రామంలోని సాలి వీధిలోని కొన్ని ఇండ్ల వద్దకు వెళ్లి ప్రతిరోజు ఇంటింట తడి చెత్త పొడి చెత్త కలెక్షన్ చేయుట గురించి గృహ యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ & ఆర్‌డి, ఐ. పద్మజ, సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు, మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు, పంచాయతీ కార్యదర్శి దుంపల శ్రీనివాస్ రావు, గ్రామపంచాయతీ క్లాత్ మిత్రాలు, మండలంలోని వివిధ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్ల కు ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర- హిర మండలం/ పాత పట్నం: 16వ శతాబ్ధపు తెలుగు కవయిత్రి, రామాయణ రచయిత, కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఘన నివాళి అర్పించారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్ గొట్టిపాటి రవికుమార్, సవిత,డోలా బాలవీరాంజనేయస్వామి, సత్యకుమార్ యాదవ్, పలువురు శాసనసభ్యులుతో కలిసి పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు.

ఐతమ్ విద్యార్థులకు ఐఐఎం ప్రశంస



విశాలాంధ్ర-టెక్కలి: ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఎంబిఎ విభాగం ఆఖరి ఏడాదికి చెందిన విద్యార్థులు టంకాల యమున, బి. జయంత్, సాయికుమార్జనా, టి.సంతోషి లకు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం) బెంగుళూరు ప్రశంసా పత్రాలను అందించినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి.నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఐఐఎం నిర్వహించిన జాతీయ స్థాయి బిజినెస్ ప్లాన్ ఛాంపియన్ షిప్ సదస్సులో ఐతమ్ విద్యార్థులు పాల్గొని ఆహారపు వినియోగంలో భాగంగా డయాక్యూర్ అనే నూతన ఆవిష్కరణ అంశంపై చేసిన పేపర్ ప్రజెంటేషన్కు గుర్తించి కన్సోలేష న్ బహుమతి (5వ) ప్రధానం చేసిందన్నారు. ఈ ఐడియాకు మెంటార్ గా డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి వ్యవహరిస్తున్నారని డైరెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెంటార్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, విద్యార్థులకు డైరెక్టర్ ప్రొఫెసర్ వివి. నాగేశ్వరరావు తోపాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్.శ్రీనివాసరావు,హెచ్ఐడి డాక్టర్ బి.శివకుమార్లు అభినందించారు.

హాల్ టికెట్ల పేరుతో విద్యార్థులను వేధిస్తే చర్యలకు సిద్ధం

ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఈ నెల 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల హాల్ టికెట్ల జారీలో ఫీజులు పెండింగ్ లో ఉన్నాయన్న నెపంతో జిల్లాలో పలు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు హాల్ టికెట్లలో స్కూల్ ప్రిన్సిపాల్ సంతకాలు, స్టాంపులు ఉండాల్సిందేనన్న నిబంధనలు పెట్టి విద్యార్థులను మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు ఫిర్యాదులు అందడంపై సీరియస్ గా తీసుకుంటున్నట్టు కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యాలు ఫీజులుపై ఈ సమయంలో ఒత్తిడిని పెంచడం సమంజసం కాదని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పలు సూచనలు జరీచేసిందని గుర్తు చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ లో హాల్ టికెట్ల జారీ ప్రక్రియ మొదలు పెట్టిందని గుర్తు చెప్పారు. ఈ హాల్ టికెట్లతో నేరుగా జిల్లాలోని విద్యార్థులు నిరభ్యంతరంగా పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు వ్రాయవచ్చని అన్నారు,ఈ విషయంలో వారి తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలని సూచించారు,అలాగే ప్రభుత్వం ఆన్లైన్ హాల్ టికెట్ల జారీపై తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులు వివిధ రూపాల్లో అవగాహనా కార్యక్రమాలు, ప్రచార, ప్రసార సాధనాలు ద్వారా విస్తృత పరచాలని ఆదేశాలు జారీచేసినట్టు తెలిపారు,ఇంకా ఈ హాల్ టికెట్ల జారీ పేరుతో యాజమాన్యాలు గందరగోళ పరిస్థితులు సృష్టిస్తే తమ కమిషన్ చట్ట ప్రకార చర్యలతో పాటు ఆయా యాజమాన్యాలపై క్రిమినల్ చర్యలకు రాష్ట్ర ప్రభుత్వానికి,ఆయా జిల్లాల కలెక్టర్లు,ఉన్నతాధికారులకు వివిధ సిఫారసులు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీతారాం చెప్పారు, సమస్యలుంటే ఏపీఎస్‌సీపీసీఆర్2018ఎట్‌జీమెయిల్.కామ్ కు ఫిర్యాదులు చేయవచ్చని సీతారాం చెప్పారు.

కళారంగాన్ని కాపాడుకోవాలి

- శ్రీ సుమిత్ర కళాసమితి అధ్యక్షులు ఇప్పిలి శంకరశర్మ

- 21 నుంచి జాతీయస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అంతరించిపోతున్న కళ లను కాపాడుతూ పురాతన ఆచార వ్యవహారాలను భావితరాల వారికి తెలియజేయాలని శ్రీ సుమిత్ర కళాసమితి అధ్యక్షులు ఇప్పిలి శంకరశర్మ అన్నారు. నగరంలోని చిన్నబజారు రోడ్డులో ఉన్న శ్రీవాసవి కళ్యాణమండపంలో శ్రీ సుమిత్ర కళాసమితి కార్యవర్గం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం గురువారం నిర్వహించారు. ముందుగా నాటిక పోటీల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లు శ్రీకాకుళం అని, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. పదేళు గా రంగ స్థల కళాకారుల దినోత్సవం నిర్వహిస్తున్నామని ఈ ఏడాది కూడా స్థానిక బాపూజీ కళామందిర్‌లో ఈ నెల 21, 22, 23 తేదీల్లో ఆరు నాటికలు ప్రదర్శించనున్నామని తెలిపారు. 21న ఆశ కదరాశివ, 22న స్వప్నం రాల్చిన అమృతం, కొత్తతరం కొడుకులు, కిడ్నాప్, 23న విడాకులు కావాలి, అ సత్యం నాటికలు ప్రదర్శించనున్నామని వివరించారు. అనంతరం చివరిలో ప్రముఖ హాస్య సినీ, టీవీ నటుడు జబర్దస్ అప్పారావు ఆధ్వర్యంలో హాస్యవల్లరి ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ పోటీలకు సహకరించిన దాతలందరికీ శ్రీ సుమిత్ర కళాసమితి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క శంకరరావు, మండవిల్లి రవి, గుత్తు చిన్నారావు, కొయ్యాన మురళీధర్, పార్థసారధి, కిల్లాన ఫల్గుణరావు, పూజ తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడి జయిస్తేనే ఉన్నత ఫలితాలు



విశాలాంధ్ర-కవిటి: విద్యార్థులు ఒత్తిడిని జయించి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధిస్తారని ఇన్చార్జి హెచ్ఎం. ఆనింగి నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు గురువారం ముత్యాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదివ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు రెయ్యి చిరంజీవమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు హాల్టికెట్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కింజరాపు రామకృష్ణ, నెయ్యిల కృష్ణ, అప్పలరాజు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోడ్ ముగిసినా తొలగని ముసుగులు

విశాలాంధ్ర-సోంపేట: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసి సుమారు 10రోజులు కావొస్తుంది. సోంపేట మేజర్ పంచాయతీలో మాత్రం ప్రముఖుల విగ్రహాలకు వేసిన ముసుగులు ఇప్పటికీ తొలగించలేదు. దీనిపై పలు వర్గాల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల కోడ్ ప్రారంభమైన నాడే పట్టణంలోని రాజకీయ ప్రముఖులకు చెందిన విగ్రహాలకు ఎన్నికల నియమావళి ప్రకారం ముసుగులు ధరించిన విషయం విధితమే. కోడ్ ముగిసిన వెంటనే ముసుగులను తొలగించాల్సి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులెవ్వరూ అటు వైపు కనీసం పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా తమ అభిమాన నేతల ముఖాలపై వేసిన ముసుగులను తొలగించాలని వివిధ రాజకీయపార్టీలకు చెందినవారు కోరుతున్నారు.

అస్వస్థతకు గురై యువకుడు మృతి

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలో స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలోని శ్రీనివాస నగర్ లో నివాసం ఉంటున్న ఎస్ భాస్కర్ (35) అనే యువకుడు గురువారం కిడ్నీ వ్యాధితో మృతి చెందాడు. గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న యువకుడు టెక్కలిలో డయాలసిస్ చికిత్స తీసుకుంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. ఈ క్రమంలో గురువారం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తరలించిన కొద్దిసేపటికి చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబ సభ్యులు ఒక్కసారిగా విషాదంలో కన్నీరుకర్చారు.

సెమిష్టర్ ఫలితాల్లో ఎస్విజే విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కవిటి: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సీటి పరిధిలో 2024 డిశంబరులో జరిగిన ప్రథమ సంవత్సరం ప్రథమ సెమిస్టర్ ఫలితాల్లో కవిటికి చెందిన ఎస్వీజే విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కె. అంకిత (ఎంపిసిఎస్ 10కి 8.0), పి. ప్రజ్ఞ (సీబిజడ్ 10కి 7.0), జి.భూమిక (బీఏ 10కి 7.10), వై.వాణి (బి.కాం 10కి 6.5) సాధించారు. మొత్తం కళాశాలలో 71.11శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల మేనేజ్మెంటు బి.వి.వి.ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మేనేజ్మెంట్ బి వి వి ప్రసాదరావు, ఝాన్సీ,కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది అభినందించారు.

విద్యార్థినీలతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు...

విశాలాంధ్ర-టెక్కలి: విద్యార్థులకు విద్యాబుద్ధులు బోధించాల్సిన ఓ ఉపాధ్యాయుడు విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన టెక్కలి మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని పెద్దసాన గ్రామంలో ఎంపీయుపి పాఠశాలలో వాసవి ప్రసాద్ అనే తెలుగు ఉపాధ్యాయుడు సమాజం తలదించుకునేలా బాలికలతో అసభ్యకరంగా ప్రవర్తించాడని విద్యార్థినిల తల్లిదండ్రులు గ్రామస్తులు గురువారం మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. పాఠశాల విద్యార్థినిలతో అసభ్యకరంగా ప్రవర్తించినతీరు బాలికల శరీరం పై టచ్ చేయకూడని భాగాలను టచ్ చేసి వారిని ఇబ్బంది పెట్టాడని, విద్యార్థులతో పరోక్షకంగా దుర్భాషలాడుతూ ప్రవర్తించినట్లు ఎంఈఓ కి తెలియపరచినట్లు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎంఈఓ మరియు మండలంలో పలు స్కూలు సందర్శిస్తున్న డీఈఓ మరియు డిప్యూటీ డిఈఓ పెద్ద సాన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు చేరుకొని విద్యార్థులతో మాట్లాడగా వారి కళ్ళు చెదిరే విషయాలు విద్యార్థినిలు బయటపెట్టారు. ప్రసాద్ తెలుగు ఉపాధ్యాయుడు తరగతి గదిలో విద్యార్థులతో అసభ్యకరంగా శారీర భాగాల పై టచ్ చేసి వారిని శారీరకంగా, అసభ్యకర మాటలతో మానసికంగా వేధించేవాడని తెలిపారు. నిజం తెలుసుకున్న విద్యార్థినిల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఇలాంటి ఉపాధ్యాయుడు మా పాఠశాలలో పనిచేయకూడదని, వెంటనే అతనిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల ఎంఈఓ మాట్లాడుతూ ఇలాంటి సంఘటన జరగడం బాధాకరం అన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే మండలంలో పలు స్కూల్లో సందర్శిస్తున్న డీఈవో మరియు డిప్యూటీ డిఈఓ విషయం తెలియజేసి వారి సహాయంతో స్కూలుకి రావడం జరిగిందని తదుపరి చర్యలు ఆ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు తెలియజేశామని చెప్పారు. ఇదిలా ఉంటే ఉపాధ్యాయుడు ప్రసాద్ పై గతంలోని కూడా పాఠశాలలో ఇలాంటి ఆరోపణలే ఉన్నాయని, అతనిని అక్కడ కూడా సస్పెండ్ చేశారని, మరలా ఇక్కడ కూడా ఆయన అదే ప్రవర్తన కొనసాగించాడని, ఇలాంటి వారిపై తప్పనిసరిగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ స్పష్టం చేశారు. డీఈఓ తిరుమల చైతన్య, మరియు డిప్యూటీ విలియమ్స్ ఎంఈఓ తులసిరావు సమక్షంలో ఉపాధ్యాయుడు ప్రసాదరావు గత పాఠశాలలో ఆయన ప్రవర్తన తీరుని మరియు ప్రస్తుత ప్రవర్తన్ని పిల్లలపై ఆయన ప్రవర్తించే తీరుని దృష్టిలో తీసుకొని సస్పెన్షన్ను జారీ చేశారు. తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆర్.ఓ.సి నెం. 1609/2021/ఇ1, తే.11.03.2025ది

పురపాలక సంఘ కార్యాలయం, ఇచ్ఛాపురం

కొటేషన్ నోటీసు

ఇచ్ఛాపురం పురపాలక సంఘం పరిధిలో వివిధ ఇంజనీరింగ్ పనులు జరుగుచున్నవి. వాటికి సంబంధించి నాణ్యతను పరిశీలించే నిమిత్తము థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ వారిని నియమించవలసియున్నందున తే. 15.03.2025ది సాయంత్రం 4:00 గంులు లోపు ఆశక్తి గల వారుల నుండి కొటేషన్లు స్వీకరించబడును.

సం||/-
కమీషనర్,
ఇచ్ఛాపురం పురపాలక సంఘం

కూరగాయల పెంపకంలో యాజమాన్య పద్ధతులే కీలకం

విశాలాంధ్ర-సోంపేట: కూరగాయల సాగులో రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించి చీడపీడల నివారణకు కృషి చేసి నాణ్యమైన అధిక దిగుబడులు సాధించేందుకు కృషి చేయాలని పెద్దపేట ఉద్యానశాఖ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్ పేర్కొన్నారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో జింకిభద్ర, బెంకిలి, చట్టుప్రక్కల పొలాల్లో వందలాది ఎకరాల్లో సాగవుతున్న టమాటా పంటను గురువారం పరిశీలించి రైతులతో సాగు యాజమాన్య పద్ధతులు వివరించారు. ఉద్యానశాఖ సహాయ సంచాలకులు శైలజ, ఉద్యానశాఖ అధికారిణి మాధవిలతో కలిసి పంటను సమగ్రంగా పరిశీలించి రైతులకు అనేక అంశాలపై తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. టమాటాతో పాటు కూరగాయల సాగులో రైతాంగానికి మంచి లాభాలు చేకూరాలని అన్నారు. కార్యక్రమంలో రాజశేఖర్, మనీషా, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

సహజ రంగుల హోలీ.. సంబరాల ఆనందకేళి...

విశాలాంధ్ర-పలాస: మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తు హెూలీ సంబరాలులో భాగంగా పాఠశాలలోని జాతీయ హరిత దళ క్లబ్, జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్‌లు ఆధ్వర్యంలో సహజ రంగుల ఆవశ్యకత, కృత్రిమ రంగులు వాడకం వలన కలిగే నష్టాలు వివరించారు. ఈ సందర్భంగా ఇదే అంశం పై నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ.. పండుగ ఉత్సాహాన్నీ ఇవ్వాలి సంతోషాన్ని మిగల్చాలి తప్ప కృత్రిమ రసాయన రంగులతో కంటి సమస్యలు, చర్మ, శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తుతాయి కనుక జాగ్రత్తలు పాటించి కాస్త ఓపిక పట్టి ఇంట్లోనే సహజ సిద్ధంగా ఔషదగుణాలున్న రంగుల తయారుచేసుకొని హెూలీ పండుగను ఆస్వాదించుదాం అని తెలిపారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్వీ. రమణారావు, ఎన్జీసీ క్లస్టర్ సమన్వయకర్త కొయ్యల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరగగా, ఉపాధ్యాయ సిబ్బంది.. ఈశ్వర రావు, మధుబాబు, పద్మలోచనం, జనార్ధన రావు, పద్మ, శివప్రసాద్, యామిని, కిషోర్, రజని కుమారి, జ్యోతమ్మ, అరుణకుమారి, క్రిష్ణవేణి, చిన్నారావు, లక్ష్మి భాయి, విష్ణాచారి, రవితేజ, కోటేశ్వరరావు, తులసీరాణి పాల్గొన్నారు.

గంజాయితో ఒకరు అరెస్టు

విశాలాంధ్ర-మందస: మండలం మందస రైల్వే స్టేషన్ (హరిపురం) వద్ద 4 కేజీల 132 గ్రాముల గంజాయిని అక్రమంగా తరలిస్తున్న రాహుల్ మండల్ ను మందస ఎస్ఐ కె.కృష్ణ ప్రసాద్ పట్టుకున్నట్టు కాశీబుగ్గ డి ఎస్ పి వి వెంకట అప్పారావు తెలిపారు. గురువారం స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముద్దాయి నుంచి గంజాయి తో పాటు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.అరెస్టు అయిన రాహుల్ మండల్ పశ్చిమ బెంగాల్‌కు చెందిన వాడని.ఒక మహిళను ప్రేమించి, విభేదించి తమిళనాడు రాష్ట్రం ఈరోడ్ పట్టణంలో టైలరు పనులు చేస్తున్నాడని తెలిపారు. ఈ క్రమంలో అక్కడ రంజిత్ అనే గంజాయి వ్యాపారితో పరిచయమయ్యారు.రంజిత్ సూచన మేరకు ఒడిషా రాష్ట్రం పరదీప్ వెళ్లి బానోజీ అనే వ్యక్తి నుంచి గంజాయి తీసుకుని బరంపురం నుంచి మందస రైల్వే స్టేషన్ వద్ద బస్సు దిగుతుండగా పట్టుకున్నట్టు ఆయన తెలిపారు. గంజాయితో పట్టు బడిన వ్యక్తి పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి సోంపేట కోర్టు లో హాజరు పర్చుతున్నట్టు ఆయన తెలిపారు.శ్రీకాకుళం ఎస్పీ కె మహేశ్వరరెడ్డి ఆదేశాలు మేరకు మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా మత్తు పదార్థాల రవాణా పై ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాశీబుగ్గ రూరల్ సీఐ ఎం తిరుపతి రావు ఎస్ఐ కే.కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి సరఫరాకు ప్రణాళిక

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో వేసవిలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుందని ఈ ఏడాది తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని పబ్లిక్ హెల్త్ సూపరెండెంట్ రాయిల్బాబు, ఇఇ సుగుణాకరరావు, మున్సిపల్ కమీషనర్ ఎన్.రామారావులు తెలిపారు. పలాస కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో గురువారం తాగునీటి సమస్యపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్దానం మంచినీటి ప్రోజెక్టు నీటిని పలాస కాశీబుగ్గ జంటపట్టణాలకు మళ్లించేందుకు ఇప్పటికే పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అధికారులతో పాటు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ద-ష్టికి తీసుకువెళ్లారని అందులో బాగంగానే ఉద్దానం మంచినీటి ప్రాజెక్టు తాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ఒక వైపు ఉద్దానం మంచినీటి ప్రాజెక్టు అధికారులతో చర్చించడంతో పాటు మరో వైపు మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు మళ్లించే ఉద్దానం మంచినీటి ప్రాజెక్టు నీటిని వీధులలో సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో డిఇ కనకరాజు, ఎఇ కిరణ్ కుమార్, మహేష్, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల భాగస్వామ్యంతో సేంద్రీయ వ్యవసాయాభివృద్ధి

విశాలాంధ్ర-సోంపేట: గ్రామాల్లోని రైతుల భాగస్వామ్యంతో సేంద్రీయ వ్యవసాయ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. 2025 సేంద్రీయ వ్యవసాయ సాగు ప్రణాళిక, పంటల ఉత్పత్తి పట్ల ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎగ్రికల్చర్ ఏడీఏ కె.జగన్మోహన్‌రావు, అడిషనల్ డిపిఎం ధనుంజయ్, వెలుగు ఏపీఎం రమణమ్మ, తదితరులతో గురువారం సమావేశం నిర్వహించారు. సేంద్రీయ వ్యవసాయ సిబ్బంది పాల్గొన్న ఈ సమావేశంలో నాణ్యతకు, ఆరోగ్యకరమైన ఉత్పత్తులకు సేంద్రీయ వ్యవసాయం ఎంతో ఉత్తమమైనదని వివరించారు. ఇటువంటి వ్యవసాయం పట్ల రైతుల్లో మరింత అవగాహన కల్పిస్తూ వారిని కూడా భాగస్వామ్యం చేస్తూ రాబోవు రోజుల్లో సేంద్రీయ వ్యవసాయాన్ని మరింత విస్తృతం చేయాలని అన్నారు. సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తృత పరుస్తూ సేంద్రీయ ఉత్పత్తులు స్థానికంగా మార్కెటింగ్ జరిగేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఈశ్వరమ్మ, వ్యవసాయాధికారి నర్సింహమూర్తి, కృష్ణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంఘం రికార్డులు పారదర్శకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-మందస: మహిళా స్వయం శక్తి సంఘాలు తమ రికార్డులన్నింటినీ సక్రమంగా నిర్వహిస్తూ పారదర్శకంగా ఉండాలని వెలుగు ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు సంఘ సభ్యులకు సూచించారు. గురువారం మండల పరిధి బేతాళపురం పంచాయతీలో గల సిగల పుట్టుక గ్రామంలో స్వయం శక్తి సంఘాల పని తీరును పుస్తక నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సంఘాలు కూడా పంచ సూత్రాలను పాటిస్తూ ప్రతి నెల సమావేశం జరిగిన తీర్మానంను ఆమోదిస్తూ సభ్యులందరూ సంతకాలు చేయాలని తెలిపారు. ప్రతి సంఘం ప్రాథమికంగా తమ పొదుపు ఖాతా నుంచి సభ్యుల అవసరం మేరకు పొదుపు నుంచి అప్పులు ఇస్తూ సభ్యురాలు ఖాతాలోనూ, సంగ్రహ పట్టికలోనూ ఖచ్చితంగా నమోదు చేయించాలని సూచించారు. గ్రామ సంఘం పరిధిలో ప్రతినెల అన్ని సంఘాలకు మీటింగ్ ల నిర్వహణ పుస్తక నిర్వహణ తప్పనిసరిగా జరిగేటట్లు వి.వో.ఏ.లు స్వయంగా పర్యవేక్షిస్తూ, మొబైల్ బుక్ కీపింగ్ లో నమోదు చేయాలని తెలిపారు. పంచ సూత్రాలు పాటించిన సంఘాలకు మాత్రమే ప్రభుత్వ రాయితీలు పథకాలు వర్తిస్తాయని మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వి.వో.ఏ. శివలక్ష్మి, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతతో గ్రంథాలయ సేవల విస్తరణ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలోని సెంట్రల్ లైబ్రరీ సేవలను సాంకేతికతతో విస్తరించనున్నామని వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. అధునాతన సాంకేతికత కోసం నింబస్ సంస్థ (చెన్నై) తీసుకువచ్చిన వన్ నేషన్, వన్ సబ్స్క్రిప్షన్ డిజిటల్ లైబ్రరీ ప్లాట్ఫారం వినియోగంపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్, వన్ సబ్స్క్రిప్షను 2022, ఆగస్టు 15వ తేదీన ప్రారంభించిందన్నారు. అంతర్జాతీయంగా నాణ్యమైన, పరిశోధనాత్మక వ్యాసాలు ప్రచురించేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 700కు పైగా విద్యాసంస్థలు ఇందులో సభ్యత్వం పొందాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, ప్రిన్సి పాల్స్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్, డాక్టర్ ఎం. అనూరాధ, ఎస్వో డాక్టర్ ఎస్.సామ్రాజ్యలక్ష్మి, ఓఎస్డ్ డాక్టర్ యు.కావ్యజ్యోత్స్న, హానరరీ లైబ్రేరియన్ డాక్టర్ గోవిందరాజు, ఫోరం చీఫ్ కన్వీనర్ డాక్టర్ ఎన్.సంతోష్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో న్యాయ విద్యార్థులకు 1,3,5,7,9 సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ నెల 11న ప్రారంభమైన ఈ పరీక్షలు 22వ తేదీ వరకు జరుగుతాయి. ఈ పరీక్షలను గురువారం వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ అడ్డయ్య పరిశీలించారు.

సిగ్నల్ ఉండదు... ఫోన్లు పని చేయవు...

ఎయిర్టెల్ కస్టమర్‌లు ఆవేదన ఫిర్యాదుచేసినా పట్టించుకోని ఎయిర్‌టెల్ సిబ్బంది

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: మండలంలో నౌపడ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలలో ఎయిర్టెల్ సిగ్నల్ సరిగా లేక కాల్స్, ఇంటర్నెట్ పనిచేయక ఎయిర్టెల్ కస్టమర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత రోజులలో దేశంలో 5జి 6జి నెట్వర్క్ లతో ప్రయాణం చేస్తుంటే నౌపడ లో ఎయిర్టెల్ సిగ్నల్ 2 జి కన్నా దారుణంగా ఉందని కస్టమర్లు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. కాల్స్ కలవాలన్నా , ఇంటర్నెట్ పనిచేయాలన్న ఎస్ఎంఎస్ ఓటీపీ లు రావాలన్నా డాబాలు, రోడ్లు, వాటర్ ట్యాంకులు ఎక్కాల్సిన పరిస్థితి ఉందని అంటున్నారు. గత కొద్ది రోజులుగా సిగ్నల్ సరిగా లేక ఈ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని , కొన్ని సందర్భాల్లో వ్యాపార పరంగా ఆరోగ్యపరంగా తీవ్రంగా నష్టపోతున్నామని కస్టమర్లు ఎయిర్టెల్ సిగ్నల్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర వేళల్లో ఎయిర్టెల్ కస్టమర్లు పడరాని పాటలు పడుతున్నారు. రేషన్ సరుకులు, పింఛన్లు ,విద్యార్థులు , బయోమెట్రిక్ లు ఉద్యోగులు ఫేస్ యాప్ వంటి ఆన్లైన్ సర్వీసులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఎయిర్టెల్ సిమ్ వాడుతున్న కస్టమర్లు ఆన్లైన్ సేవలు ఇంటర్నెట్ కాల్స్ పొందాలంటే సిగ్నల్ వచ్చిన ప్రాంతానికి తరలి వెళ్లాల్సి వస్తోంది. నౌపడ గ్రామంలో వ్యాపారస్తులు విద్యార్థులు ఉద్యోగులు ఎయిర్టెల్ సిగ్నల్ వలన తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలికంగా ఈ సమస్య వెంటాడుతున్న సిబ్బంది దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఫిర్యాదులు చేసేటప్పుడు తూతూ మంత్రంగా వచ్చి చేస్తున్నారు మళ్ళీ సమస్య ఎప్పటిలాగానే ఉండడంతో కస్టమర్లు ఎయిర్టెల్ సిగ్నల్ పై , సిబ్బంది పనితీరు పై విసిగిపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్య బారిన పడిన వారి కోసం 108 కి ఫోన్ చేయడానికి కూడా గుట్టలు పుట్టలు ఎక్కి ఫోన్ చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఈ సమస్యపై జెడ్ ఎం వరకు ఫిర్యాదులు చేశామని అయినా ప్రతిఫలం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నౌపడ పరిసర ప్రాంతంలో సిగ్నల్ ఉండి కాల్స్ ఇంటర్నెట్ పనిచేసేలా చర్యలు చేపట్టాలని కస్టమర్లు కోరుతున్నారు.

ఉపాధి ఆడిట్‌లో తప్పిదాలపై చర్యలు తప్పవు

- డ్వామా పీడీ సుధాకరరావు

విశాలాంధ్ర - పొందూరు: ఉపాధి పనులపై నిర్వహిస్తున్న సోషల్ ఆడిట్లో గుర్తించిన తప్పిదాలపై సంభందిత సిబ్బందిపై చర్యలు తప్పవని జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి. సుధాకరరావు హెచ్చరించారు. మండలంలో 2023-24 ఆర్థికసం వత్సరంలో జరిగిన ఉపాధి పనులపై గ్రామాలలో నిర్వహించిన ఆడిట్ నివేదికలపై మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గురువారం ప్రజావేదిక నిర్వహించారు. తుంగపేట పంచాయతీలో ఎంపీడీఎం నిర్వాహకురాలు, ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఉపాధి పనులకు వెళ్ళినట్లు మస్తర్లువేసి వేతనాలు చెల్లించారని దీనిపై ఆడిట్లో ఏమి తేల్చారని గ్రామ సర్పంచ్ పప్పల వేణు అధికారులను ప్రశ్నించారు. సంభందిత వ్యక్తులకు మస్త రువేసి వేతనాలు చెల్లించినవారిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. చాలా గ్రామాలలో ఇతరపనులకు వెళు తున్నవారికి ఉపాదికూలిపనుల వేతనాలు అందతున్నా యని వీటిపై ఆడిట్ నివేదికలు బయటపెట్టాలని పలువురు నాయకలు అధికారులను డిమాండ్ చేసారు. గోకర్ణపల్లి పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ బిధులకు వెళ్ళకుండా నాలుగు నెలులు అవుతున్నా సంభందిత పీల్అసిస్టెంట్ను ఎందుకు తొలగించలేదని గ్రామ మాజీ ఎంపీటీసీ సీపాన శ్రీరంగనాయకులు ప్రశ్నించారు. గత సోషల్ డిట్లో జరిగిన తప్పిదాల కు ఎవరిపైన చర్యలు తీసుకున్నారని పలువురు నాయకులు%ు% అడిగిన ప్రశ్నలకు అధికారు లు సరైన సమాధానం చెప్పలేకపోయారు. సోషలైడిట్పై పూర్తినివేదిక ఉన్నతాధికారుల కు అందించనున్నామని పీడీ సుధాకరరావు తెలిపారు. ఈ ప్రజావేదికల్లో ఎంపీపీ ఉషారాణి, మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్, ఏపీడీ పంచాది రాధ, ఎంపీడీవో మన్మదరావు, ఏపీవో శ్రీనివాసరావు, ఎస్ఆర్పి పున్నయ్యనాయుడు. నాయకులు ఎ. రాము. సిహెచ్ వాసుదేవరావు, బి సత్యం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్య వికాస్ స్కాలర్‌షిప్ పంపిణీ

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతు తండ్రిని కోల్పోయిన విద్యార్థిని బి.పూర్ణిమకు భారత్ వికాష్ పరిషత్ అందజేసిన అందజేసిన విద్యావికాస్ స్కాలర్షిప్ రూ.5 వేలను గురువారం హెచ్ఎం ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గాయిత్రి పరివార్ మెంబర్లు బి.ప్రకాష్రావు,దేవేంద్ర రౌళో, వై.రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జలుమూరులో వరల్డ్ కిడ్నీ డే

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రం జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో గురువారం వరల్డ్ కిడ్నీస్ డే సందర్భంగా ఉత్సవాలు జరుపుకున్నారు. ఇటువంటి కార్యక్రమాలు జాతీయ స్థాయిలో జరుగుతాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి ప్రశ్న లక్ష్మీ అన్నారు. అదేవిధంగా పైలేరియా కిట్లు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శివన్న రాజులు ఆరోగ్య కార్యకర్తలు ఆశా వర్కర్లు పలువురు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-జలుమూరు: మండలం సవరిగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గురువారం జిల్లా అంధత్వ నివారణ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ పర్యవేక్షణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో82 మంది పాల్గొనగా 20 మందికి కంటి చికిత్స చేసి, మరి కొంతమందికి మందులిచ్చి పంపివేసినట్లు వైద్యాధికారిని రిషిక తెలిపారు. ఈ శిబిరంలో స్థానిక వైద్యాధికారి గురునాథరావు, పర్యవేక్షణ అధికారి శిమ్మ సోమేశ్వరరావు, కోఆర్డినేటర్ రాజారావు, సీనియర్ నాయకులు ముద్దాడ శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

కత్తివరంలో నవోదయం

విశాలాంధ్ర-సోంపేట: ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటుసారా సంపూర్ణ నిషేదంపై నిర్వహిస్తున్న నవోదయం2 కార్యక్రమం కంచిలి మండలం కత్తివరం గ్రామంలో గురువారంనిర్వహించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాటుసారా వాడకం వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించారు. నాటుసారా రవాణా చేసినా, విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

కనుల పండువగా స్వామివారి శ్రీ పుష్పయాగం

విశాలాంధ్ర-కవిటి: ఉద్దాన ప్రాంత వాసుల ఆరాధ్య దైవం బెజ్జిపుట్టుగ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారి డోలోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహి స్తున్నారు. ఈ సందర్భంగా శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారి ఆలయంలో తృతీయ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా చివరి రోజు అయిన గురువారం సింహాచల ఆగమ పాఠశాల వేద పండితులు ముప్పిరాల నారాయణమూర్తి శిష్య బృందం చే అవబృధి ఉత్సవం,చక్రస్నానం,ధ్వజావరోహణం, మహా పూర్ణాహుతి, మహా నివేదన,మంగళ శాసనం కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం శ్రీ పుష్ప యాగం, ఉంజాల సేవ, ద్వాదశరాధన, రుత్విక్ సన్మానం, ఉత్సవ విసర్జన నీరాజనం కార్యక్రమాలు వైభవోపేతంగా చేపట్టారు. గురువారం తో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పి కృష్ణారావు, పి రాంబాబు, పి విజయకృష్ణ తోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

టొయోటా నుంచి హైలక్స్ బ్లాక్ ఎడిషన్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- శ్రీకాకుళం: టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకే ఎం) నేడు భారతదేశంలో కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఒడిదుడుకుల రోడ్లు మరియు రోజువారీ నగర వినియోగానికి, ఆఫ్-రోడింగ్ అడ్వెంచర్ డ్రైవ్‌లకు బాగా సరిపోయే అద్భుతమైన జీవనశైలి యుటిలిటీ వాహనాన్ని కోరుకునే కస్టమర్ల కోరికలను తీర్చడానికి. అభివృద్ధి చెందుతున్న కస్టమర్ అంచనాలను కొనసాగించడానికి రూపొందించబడినదని టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా చెప్పారు. కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్ దాని సంప్రదాయ దృఢత్వం, శక్తి మరియు పనితీరును నిలుపుకుంటూ దూకుడు మరియు అధునాతనమైన ఆల్-బ్లాక్ థీమ్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. హైలక్స్ బ్లాక్ ఎడిషన్ టొయోటా యొక్క ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, అధునాతన భద్రతా లక్షణాలు మరియు అత్యుత్తమ-తరగతి సౌకర్యం హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను దాని విభాగంలో ప్రత్యేకంగా నిలిపాయన్నారు.

మట్టిలో మాణిక్యం సందీప్

విశాలాంధ్ర-మందస: దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మక పోటీ పరీక్ష అయిన ఎస్ఎస్‌సి, సీజీఎల్‌లో ఆల్ ఇండియాలో 46వ ర్యాంక్‌ని మారుమూల గ్రామం మందస మండలం పితాతోలికి చెందిన బాడ సందీప్ కస్టమ్స్ ఇన్స్పెక్టర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. పూర్తిగా అక్షరాస్యత లేని కుటుంబం నుంచి వచ్చి ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో చదువుకొని ఉన్నత ఉద్యోగం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సందీప్ సాధించిన ఘనత తమ గ్రామానికి ఎంతో గర్వకారణమని పేర్కొంటున్నారు. సందీప్ తండ్రి బాడ జనార్దన్ రావు, తల్లి సరస్వతిలు సాధారణ వ్యవసాయం మరియు కూలి పనులు చేస్తూ జీవనాధారం గడుపుతుంటారు. ఈ విజయం అనేది ఎంతో మంది పిల్లలకి యువతకి చాలా ఆదర్శవంతంగా నిలుస్తుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

పాఠశాలకు కుర్చీలు వితరణ

విశాలాంధ్ర - కొత్తూరు: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డ్యూయెల్ డెస్కుల కొరత వేధిస్తున్న తరుణంలో పూర్వ విద్యార్థులు 125 స్టడీ చైర్లు, 125 ప్లాంక్‌లను విరాళంగా అందించారు. ప్రముఖ వైద్యులు డా మూల వెంకటరావు 50 చైర్లు, ఇంజనీర్ పిన్నింటి సతీష్ కుమార్ 15 చైర్లు, డా సురేష్ పండా 15 చైర్లు, అన్నెపు పాండు రంగారావు, ఇతరులు మరో 45 చైర్లు విరాళంగా అందించారు. తాము చదువుకున్న పాఠశాల ఋణం తీర్చుకోవడానికి మా చిరు కానుకలని, పేద విద్యార్థులకు సహాయ పడతామని వారు తెలియజేసారు.

పోర్ట్ నిర్వాసితులకు లాటరీ పద్ధతిలో ప్లాట్లు కేటాయింపు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం మూలపేట గ్రీన్ ఫీల్డ్ ఫోర్ట్ నిర్వాసితులకు పాట్లు లను టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి లాటరీ ద్వారా గురువారం కేటాయించారు. మూలపేట, విష్ణు చక్రం గ్రామాలకు గాను నౌపడలో 58 ఎకరాల్లో 596 కుటుంబాలకు పాట్లను కేటాయించారు. పోర్ట్ నిర్మాణంతో గ్రామాన్ని కోల్పోతున్న విష్ణు చక్రం గ్రామస్తులకు ముందుగా 80 మందికి పునరావాస కాలనీలో పాట్లను కేటాయించారు. ఎవరికి ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మరో రెండు నెలల్లో గ్రామాలను తరలించవలసి వస్తుందని అందుకు మీ అందరూ సహకరించాలని కోరారు. అంతకుముందు పునరావాస కాలనీలో భూమి పూజను చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అప్పలరాజు, విష్ణుచక్రం గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదర్శ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: సంతబొమ్మాళి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 81వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారులు జే. చిన్నవాడు, డి.అర్జునుడు, గ్రామ పెద్దలు కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, పప్పు కృష్ణారావు, దాచెట్టి కృష్ణమూర్తి, చల్ల జగ్గారావు, అల్లు రమేష్ కుమార్, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ చింతలపూరి అప్పారావు పాఠశాల అభివృద్ధి కోసం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూర్ రామారావు, సీనియర్ ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ, ఉపాధ్యాయులు నరసింహమూర్తి, హరిప్రసాద్, ఆనందరావు, సిమ్మన్న, మయూరి, భవాని, రోజారమణి, రజిని, పావని, ప్రవల్లిక, షాలిని పాల్గొన్నారు.

మంచాలపేట పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: కోటబొమ్మాళి మండలం మంచాలపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కోటబొమ్మాళి మండల విద్యాశాఖ అధికారి లకినాన విశ్వ ప్రతాప్ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అకాడమిక్ రికార్డులను తనిఖీ చేశారు. అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికల తనిఖీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు నేర్చుకున్న పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రమణరావు విద్యార్థులు ఉన్నారు.

విద్యార్థులకు పరీక్షలు

విశాలాంధ్ర-సోంపేట: ఈ మండలం జింకిభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు సిద్ధమైన విద్యార్థులకు పూర్వ విద్యార్థి రాయల శేషగిరి పరీక్ష సామాగ్రిని అందించారు. అట్ట, పెన్నుల సెట్ అందించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, వేణుగోపాల్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

యువకులు వితరణ

విశాలాంధ్ర-కవిటీ: మండలంలోని బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన సావిత్రి దొళాయి గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడు తుంది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో స్థానిక యువకు లు మన గ్రామం- మన బాధ్యత వాట్సాప్ గ్రూపుద్వారా విరాళాలు సేకరించారు. సేకరించిన మొత్తంలో తక్షణ సాయం కింద గురువారం రూ. 6 వేలు అందజేశారు. మరింత మంది దాతలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు ముందుకు వచ్చి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని బల్లిపుట్టుగ గ్రామ యువత కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ వితరణ

విశాలాంధ్ర-పొందూరు: తాడివలస ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి మరియు 10వ తరగతి విద్యార్థులకు లత్సయ్యపేట గ్రామానికి చెందిన కళ్ళేపల్లి సూర్యనారాయణ మాస్టర్ జ్ఞాపకార్థం వారి భార్య జయలక్ష్మి మరియు కుటుంబ సభ్యులు పరీక్ష మెటీరియల్ ను వితరణగా అందజేశారు.మార్చి 17 నుంచి జరుగనున్న పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షలు బాగా వ్రాసి మంచి ఫలితాలు సాధించాలని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గోపాలశెట్టి సాయికుమార్ అన్నారు. ఒక్కో విద్యార్థికి సుమారు 75/- విలువైన మెటీరియల్ అందజేయడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు ధన్యవాదములు తెలిపారు.

వేలంపాటలో పంచాయతీకి రూ. 11.89 లక్షలు ఆదాయం

విశాలాంధ్ర-పొందూరు: మేజరు పంచాయతీ పొందూరు పంచా యతీకి సం బందించ గురువారం నిర్వహించిన వేలంపాటలో పంచాయతీకి రూ. 11,89,000 ఆదాయం సమకూరింది. పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ వేలంపాటలో మార్కెట్ ఆసీలు రూ 11,10,000, ఆటోస్టాండ్ రూ.23,500, కమేళా రూ. 55,500కు దక్కిం చుకున్నారు. గత ఏడాది వేలంపాటలో పంచాయతీకి రూ 9,32,000 ఆదాయంరాగా ఈ ఏడాది రూ రూ1.78,000 అధికంగా ఆదాయం వచ్చింది. ఈ వేలంపాట కార్యక్రమంలో సర్పంచ్ ఆర్, లక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్, డిఎల్పివో ఐవి రమణ, ఈవోఆర్డి సింహాచలం. ఈవో మోహన్ బాబు ఉన్నారు..

ఎస్ ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా 10విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ..

విశాలాంధ్ర- హిర మండలం: ఈనెల 17 వ తేది నుంచి 10 వ తరగతి పరీక్షలు జరుగనున్న నేపథ్యం లో గురువారం హిర మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఎచ్ ఎం టి కేశవ రావు ఆధ్వర్యంలో సుభలయ ఆర్ అండ్ ఆర్ సర్పంచ్ లంక రోజారాణి, ఎంపీటీసీ చింతాడ బుద్దెమ్మ లు 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అనగా ప్లాంక్ లు పెన్సిల్స్ ఎరేజర్ షార్పునర్లు పంపిణీచేశారు. ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సూర శ్రీనివాస్ కి ఉపాధ్యాయులు విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ విద్యా ర్థి చక్కగా పరిక్షలు వ్రాసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తల్లి దండ్రులకు ఉపాధ్యాయులు కు పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకు రావాలని పిలుపు నిచ్చారు.

డయాలసిస్ కేంద్రం ను సందర్శించిన డి.సి.హెచ్.యస్ ఎన్ కళ్యాణ్ బాబు

విశాలాంధ్ర-టెక్కలి: ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భం గా జిల్లా డి.సి.హెచ్.యస్ ఎన్ కళ్యాణ్ బాబు గురువారం మండల కేంద్రంలో స్థానిక జిల్లా హాస్పిటల్ లో వున్న డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డయాలసిస్ కి వచ్చిన రోగులతో మాట్లాడుతూ వైద్యం ఎలా అందుతుందని, క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డయాలసిస్ సిబ్బంది తో మాట్లాడుతూ ఒక షిఫ్ట్ లో ఎంతమందికి డయాలసిస్ చేస్తున్నారని,పరికారాలన్ని సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, రోగులకు అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలను అందజేయాలని వైద్యులకు ఆదేశించారు. డయాలసిస్ వార్డ్ పరిసరాలలో తప్పనిసరిగా ఎప్పటికీ అప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. రోణంకి రామకృష్ణ, డా.లక్ష్మణ రావు, డా.మహారాజ్, డా. హేమంత్ మరియు డయాలసిస్ సెంటర్ సిబ్బంది, జిల్లా హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ని సందర్శించిన ఆహార కమీషన్ మెంబెర్...

విశాలాంధ్ర- హిర మండలం: ఆహార పదార్థాల కమీషన్ మెంబర్ కాంతారావు హిరమండలం ఆర్టీసీ కాంప్లెక్స్ కు సమీపంలో ని కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయం ను బుధవారం రాత్రి ఆకస్మికంగా స్థానిక తహసీల్దార్ ఎన్ హనుమంత్ రావు తో సందర్శించి పరిశీలన చేశారని ప్రిన్సిపాల్ సంపతిరావు కృష్ణ వేణి గురువారం విలేకరుల కు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఫుడ్ కమీషన్ మెంబర్ జీసీ డి ఓ ఎస్ నీరజ లు కేజీబీవీ పాఠశాల లోని మౌలిక వసతులును పరిసరాల ను తరగతి గదులను భోజనాలను, భోజనశాలను పరిశీలన చేసి చాలా సంతృప్తి చెందారని , కేజీబీవీ లోని విద్యార్థునిల విద్యా సామర్థ్యం ను పరి శీలన చేసి చాలా చక్కగా చదువుకుంటున్నారు. ఇంకా పై చదువు లు చదువు కొని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. ఇంటర్ విద్యా ర్థినిలు, 10 వ తరగతి విద్యార్థినిలతో చాలా సేపు మాట్లాడి చాలా ఆనందం గా ఉందని వెల్లడించారు. చదువు లో మంచి పేరు ప్రఖ్యాతలు ఈ కేజీబీవీ ఉపాధ్యాయుని లుకు ఉన్నాయని ఈ ఏడాది కూడా 10 వ తరగతి విద్యార్థునిలు ట్రిపుల్ ఐటీ సీట్లు సాధిస్తారని కోరారు. రెవిన్యూ సిబ్బంది ఎస్ ఓ కృష్ణా వేణి, ఆర్ ఐ ఉమా శంకర్ వి ఆర్ ఓ లు, ఉపాధ్యాయుని లు విద్యా ర్థినిలు తదితరులు ఉన్నారు..

విద్యార్దులకు పదోతరగతి పునాది

ఎస్.ఎస్. ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: విద్యార్థులకు పదో తరగతి పరీక్షలు కీలకమని, విద్యార్థి దశలో ఇది పునాది వంటిదని ఎస్.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సుర శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పి ఎన్ కాలనీ లో గల న్యూ సెంట్రల్ స్కూల్ లోని 10వ తరగతి విద్యార్థు లకు గురువారం పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఈ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో కూడిన విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, చదివిన విద్యాలయాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమం లో న్యూ సెంట్రల్ స్కూల్ ప్రిన్సిపాల్ బలివాడ మల్లేశ్వరరావు, డైరెక్టర్ పి .శ్రీకాంత్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బి సి కార్పొరేషన్ లోన్లకు దరఖాస్తు చేసుకోండి

రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము

విశాలాంధ్ర-రణస్థలం: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు బి సి కార్పొరేషన్ ద్వారా ఉపాధి కల్పించేందుకు ప్రవేశపెట్టిన చంద్రన్న ఉపాధి పథకానికి గ్రామ సచివాలయాల్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవాలని రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము కోరారు. గురువారం మండల కేంద్రంలో పత్రికా ప్రకటన ద్వారా రాము మాట్లాడుతూ వయసు 21 నుండి 60 సంవత్సరాలు మధ్య వయసు ఉన్నవారు వివిధ రంగాల నిరుద్యోగులకు బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ రకాల యూనిట్లు స్థాపన కొరకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని తెలిపారు. ఈ దరఖాస్తులు చేసుకొనుటకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లను జతపరచాలని తెలిపారు. చివరి తేదీ ఈనెల 22 తో ముగిస్తుందని కావున నిరుద్యోగ యువకులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాము కోరారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం: సరిహద్దు ప్రాంతాల మీదుగా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధానికి తీవ్రంగా కృషి చేస్తూ ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎక్సైజ్ శాఖ డెప్యూటీ కమీషనర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పురుషోత్తపురం వద్ద ఏర్పాటు చేసిన సరిహద్దు చెకోపోస్టును జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి సి. హెచ్.తిరుపతి నాయుడుతో కలిసి ఆయన తనిఖీ చేసారు. అక్కడి సిబ్బందిని రవాణా విషయాలు అడిగి తెలుసుకుని చెక్పోస్టు వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒడిశా నుండి ఆంధ్రాలోకి, ఆంధ్రా నుండి ఒడిశాకి రవాణా అయ్యే ప్రతీ వాహనాన్ని కుణ్ణంగా తనిఖీ చేయాలని మరీ ముఖ్యంగా రాత్రిపూట మరింత జాగురుకతతో వాహనాల తనిఖీలు చేయాలని సూచించారు. గంజాయి, నాటు సారా అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా అవసరమని అన్నారు. గంజాయి అక్రమ రవణాకు పూర్తిగా అడుకట్టు వేయాలన్నారు. ఆయన స్వయంగా ఒడిశా నండి వచ్చిన ప్రతీ వాహనాన్ని తనిఖీలు చేయించారు. అనంతరం స్థానిక ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కార్యాలయాన్ని సందర్శించి కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించినా అక్రమ సారా, మద్యం, గంజాయి రవాణాలు అడ్డుకోకపోయినా చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.దుర్గాప్రసాద్, మొబైల్ పెట్రోలింగ్ పార్టీ ఇన్స్పెక్టర్ జీవి రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

జె బి టి పాఠశాల ఆధ్వర్యంలో ముందస్తు హోలీ పండగ

విశాలాంధ్ర-జలుమూరు: శుక్రవారం జరిగిన హెూలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకున విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి రంగులతో విన్యాసాలు చేయకూడదని సారవకోట మండలం అవలింగ జేబిటీ పాఠశాల వ్యవస్థాపకులు జోగు మహంతి మోహన్ గాంధీ అన్నారు హెూలీ పండుగను వివిధ రకాల పుష్పాలతో ఘనంగా జరుపుకోవాలని సూచనలు ఇచ్చారు రంగుల వలన ఆరోగ్యానికి శరీరానికి ఇబ్బంది అని ఆయన సూచించారు ప్రతి గ్రామంలో ప్రతి విద్యార్థికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు వారికి సూచించాలని ఆయన హితవుపలికారు.